




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
శనివారం | 14 జూన్ 2025


# రైల్వేకోడూరులో రగడ

**ఒకరిపై ఒకరు ఆరోపణలు**

- దళితుల చుట్టూ తిరుగున్న రాజకీయం,,,
- సోషల్ మీడియాలో వీడియోలు,,,
- అయోమయంలో క్యాడర్,,,,
- అధిష్టానం జోక్యంతో అయినా సద్దుమణిగేనా
- వివాదానికి కారణం ఎవరు?

ఎస్సీ నియోజకవర్గమైన రైల్వేకోడూరులో ఇటీవల చోటు చేసుకుంటున్న సంఘటనలు రోజు రోజుకి పార్టీ శ్రేణులను అయోమయానికి గురిచేస్తున్నాయి.అసలే జనసేన గెలవడం,గెలిచిన ఎమ్మెల్యే కూడా టీడీపీ ఇన్చార్జ్ కనుసన్నల్లో పనిచేస్తుండడం తో అధికారం అంతా ఒక్క చోటే ఉందని ఉడికిపోతున్న సీనియర్లు కు ఇంచార్జి కి మధ్య పెద్ద అగాధమే ఏర్పడింది.అయితే ఇప్పటికే ఎత్తుకు పై ఎత్తుగా సాగుతున్న రైల్వే కోడూరు రాజకీయం ఇప్పుడు కబ్జా పేరుతో మరింత వేడెక్కింది,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** ఎంతో రాజకీయ చరిత్ర గలిగిన రైల్వే కోడూరు దళిత నియోజకవర్గం అయినా ఎప్పుడూ అగ్రవర్ణాలదే పెత్తనం. ఎమ్మెల్యే దళితుడు అయినా ఆయన అధికార వినియోగాలు అంతంత మాత్రమే. ఈ నియోజక వర్గం లో ఈ సంస్కృతి కొత్తేమీ కాదు.అయితే గత కొంత కాలంగా కొత్త,పాత టిడిపి నాయకుల మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరు ఇప్పుడు దళితుల భూమి కబ్జా పేరుతో మరిత వెడ్డెక్కింది.తమకు చెందిన భూమి నీ టిడిపి ఇంచార్జి ప్రోద్బలంతో దౌర్జన్యం గా కబ్జా చేసి బెదిరిస్తున్నారు అని సదరు దళితులు ఆరోపణలు చెయ్యడం,అధికారులు కూడా అధికార నాయకుల కోసం తనకు అన్యాయం చేస్తున్నారని చెప్పడం తో ఇప్పుడు రైల్వే కోడూరు లో ఈ విషయం గురించి జోరుగా చర్చ జరుగుతుంది.మరి ఇందులో ఎవరి ప్రీమియం ఉందో తెలియదు కానీ మొత్తానికి రైల్వే కోడూరు రాజకీయం మాత్రం పెద్ద రగడ నే సృష్టిస్తుంది.

**సోషల్ మీడియా లో ఆరోపణల వెల్లువ,,,**

టిడిపి ఇంచార్జి కి వ్యతిరేకంగా సోషల్ మీడియా లో పెద్ద ఎత్తున ఆరోపణలు గుప్పిస్తూ సదరు దళిత కుటుంబం చేసిన ఆరోపణలను భారీగా సోషల్ మీడియా లో ప్రచారం చేస్తున్నారు కొందరు.ఇది అసత్యం అంటూ మరి కొందరు ప్రచారం చేస్తున్నారు.వివిధ వీడియోలు,కాల్ రికార్డింగ్ లు సోషల్ మీడియా లో పెడుతూ ఒకరి మీద ఒక్కరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు.మరి నాయకుల మధ్య విభేదాలు చినికి చినికి గాలివానల మారుతూ పార్టీ పరువు పోయే పరిస్థితి ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధిష్టానానికి నియోజక వర్గం అవసరం లేదా!**

టిడిపి అధిష్టానానికి రైల్వే కోడూరు నియోజక వర్గం అవసరం లేదు ఏమో అని పలువురు చర్చించుకుంటున్నారు.ఇక్కడ జనసేన ఎమ్మెల్యే ఉండడం తో టీడీపీ నీ గాడిన పెట్టే అవసరం లేదు అనుకుంటున్నారో లేక పూర్తిక కొంప కాలాక ఆర్పుదం అనుకుంటున్నారో తెలియదు గాని రైల్వే కోడూరు లో జరుగుతున్న వరుస సంఘటనలను తేలికగా తీసుకుంటున్న అధిష్టానం నిర్లక్ష్యం వలన రైల్వేకోడూరు లో పార్టీ పరువుతో పాటు అవకాశాలు కూడా కోల్పోయే అవకాశం ఉందని పలువురు తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరి చూడాలి రైల్వే కోడూరు రగడ కు పరిష్కారం చూపి చల్లార్చుతారో లేక ఈ రగడలో చోద్యం చూస్తూ చలి కాసుకుంటారో,,,,

# ఒంటిమిట్టలో పండుగలా అభివృద్ధి ప్రారంభోత్సవాలు

-అభివృద్దే ప్రధాన ఎజెండా

- చెమర్తికి మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు

- ఒంటిమిట్ట ప్రజలకు ,కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది,,,

-5 కోట్లతో ఒంటిమిట్ట మండలం లో రహదారులకు మోక్షం

-చమర్తి ఆధ్వర్యం లో పరుగులు పెడుతున్న అభివృద్ధి,

-బ్రహ్మరథం పడుతున్న ఒంటిమిట్టప్రజలు, తెలుగు తమ్ముళ్లు.

2 లో







# నిత్య జీవితంలో... యోగా ఒక భాగం కావాలి

-జిల్లా రెవిన్యూ అధికారి మధుసూదన్ రావు

-వెలిగల్లు ప్రాజెక్టు జలాశయం పార్కులో ఘనంగా యోగాంధ్ర- 2025 జిల్లాస్థాయి కార్యక్రమం

**గాలివీడు,మేజర్ న్యూస్:** ప్రతి వ్యక్తి నిత్య జీవితంలో యోగా ఒక భాగం కావాలని జిల్లా రెవిన్యూ అధికారి మధుసూదన్ రావు పేర్కొన్నారు. యోగాంధ్ర- 2025 జిల్లాస్థాయి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గాలివీడు మండలం వెలిగల్లు ప్రాజెక్టు జలాశయం సమీపంలోని పార్కులో పర్యాటక శాఖ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో

మిగతా 2లో

## డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

**రాయచోటి,మేజర్ న్యూస్:**డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం గాలివీడు మండలం వెలిగల్లు ప్రాజెక్టు జలాశయం సమీపంలోని పార్కులో నిర్వహించిన యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా... జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనపై రూపొందించిన ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ (ఈగిల్) ప్రచార పోస్టర్లను అధికారులతో కలిసి డిఆర్ఓ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా దేశ, రాష్ట్ర భవిష్యత్తుకు అవసరమైన యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడడం మనందరి బాధ్యత అన్నారు. డ్రగ్స్ తయారుచేసిన, పండించిన, కలిగి ఉన్న, ఉత్పత్తి చేసిన, అమ్మినా, కొన్నా, రవాణా చేసిన, వినియోగించిన, ఎగమతి దిగుమతి చేసినా, గిడ్డంగి సదుపాయం కల్పించిన కూడా చట్ట రీత్యా నేరమన్నారు. ఈ తరహాలో నేరస్థులకు సహకరించిన, ఆర్థిక సహాయం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుని విధంగా ఈగల్ టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరిసర ప్రాంతాలలోని ఎవరైనా వ్యక్తులు మాదకద్రవ్యాలను వినియోగిస్తున్న, రవాణా చేస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందివ్వాలన్నారు. రేపటి సమాజం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని డిఆర్వో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, డ్వామా పీడీ వెంకటరత్నం, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, మండల స్పెషల్ అధికారి, తాసిల్దార్ భాగ్యలత, ఎంపీడీవో జవహర్ బాబు, వివిధ శాఖల జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, వెలిగల్లు ఇరిగేషన్ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నిత్య జీవితంలో... యోగా ఒక భాగం కావాలి

**(మొదటి పేజీ తరువాయి)**అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, ఆర్ అండ్ బి ఈ ఈ వాసుదేవ రెడ్డి లతో కలిసి జిల్లా రెవిన్యూ అధికారి మధుసూదన్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా జరుపుకోవడం జరుగుతుందని , కానీ ఈసారి జరిగే 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మన రాష్ట్రంలో విశాఖపట్నం నందు జరుపుకోవడం ఒక ప్రత్యేకతను సంతరించుకుంటోందన్నారు. అందులో భాగంగా మన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆదేశాల మేరకు మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతి జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని మనం ప్రారంభించి వదిలేయకుండా ప్రతినిత్యం యోగా కార్యక్రమాన్ని దినచర్యలో భాగంగా అలవాటుగా మార్చుకోవాలని చెప్పారు. అలాగే కుటుంబ పెద్దగా ఉన్నటువంటి వ్యక్తి యోగా చేస్తే వారి పిల్లలకు చిన్నప్పటినుండి అలవాటుగా మారుతుందని తెలిపారు. తద్వారా మీ ఆరోగ్యం,మీ కుటుంబం , సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. కార్యక్రమం ప్రారంభంలో గాలివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాల కు చెందిన బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించినాయి. అనంతరం యోగా శిక్షకులు ఆధ్వర్యంలో దాదాపు 45 నిమిషాలు పాల్గొన్న వారందరూ యోగాసనాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, డ్వామా పీడీ వెంకటరత్నం, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, మండల స్పెషల్ అధికారి, తాసిల్దార్ భాగ్యలత, ఎంపీడీవో జవహర్ బాబు, వివిధ శాఖల జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, వెలిగల్లు ఇరిగేషన్ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## ఒంటిమిట్టలో పండుగలా అభివృద్ధి ప్రారంభోత్సవాలు






**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:**రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యం లో పండుగలా అభివృద్ధి కార్యక్రమాలు. ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి,శుక్రవారం ఒంటిమిట్ట మండలం లో 5 కోట్ల రూపాయలతో రహదారుల నిర్మాణ పనులను చమర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి కి టిడిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చమర్తి ఒంటిమిట్ట పెన్న పేరూరు, గంగ పేరూరు,తప్పేటవారిపల్లి,ధవంతరంపల్లి, ఒంటిమిట్ట మండలానికి సుమారు ఐదు కోట్లతో సిమెంట్ రహదారులకు భూమి పూజ చేయడం జరిగినది.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఒంటిమిట్ట మండల అభివృద్ధి తన బాధ్యత అని,ఇక్కడి ప్రజల సమస్యలను కార్యకర్తలు గుర్తిస్తే కార్యకర్తల ప్రతి పనిని చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఆయన తెలియజేశారు.ప్రతి గ్రామము అభివృద్ధి దిశగా నడిపే బాధ్యత తనదని,అలాగే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ ఈ నెల 15 వ తేదీ నుండి కార్యకర్త కష్టాలలో పాలుపంచుకునేందుకు ప్రతి కార్యకర్తకు వ్యక్తిగత సమస్యలను తీరుస్తూ అండగా ఉంటానని ఆయన తెలియజేశారు. రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంతో పాటు ప్రతి కార్యకర్తను అభివృద్ధి దిశగా నడిపించడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు.ఏడాది కూటమి పాలనలో అన్ని వర్గాలను సంతృప్తి పరిచేలా పాలన సాగుతుందని, మరి ప్రభుత్వానికి పార్టీకి అండగా ఉన్న కార్యకర్తలను కూడా ఎటువంటి అసంతృప్తి లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని, అందుకే ప్రతి ఒకరికి మంచి చేయాలని ఉద్దేశంతోనే మంచి కార్యక్రమాలు మొదలుపెడుతున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యం లో , యువనేత నారా లోకేష్ సూచనలతో కార్యకర్తలకు పెద్దపీట వేస్తూ కష్టపడిన ప్రతి కార్యకర్త తల ఎత్తుకొని తిరిగేలా తన ప్రయత్నం మొదలవుతుందని, అందుకు ప్రతి నాయకుడు కార్యకర్త సహకరించాలని చమర్తి తెలియజేశారు. ప్రభుత్వపరంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం మన ధర్మమని, అలాగే పార్టీ పరంగా ప్రతి కార్యకర్తకు అండగా నిలవాల్సిన బాధ్యత తనపై ఉందని, కోట్ల రూపాయలతో ఒంటిమిట్ట తో పాటు అతి త్వరలో అన్ని మండలాలలోనూ అభివృద్ధి పరుగులు పెడుతుందని ,నిజమైన కార్యకర్తల సంక్షేమం తాను చూసుకుంటానని,ప్రజల సంక్షేమం కార్యకర్తలు తీసుకొని ప్రభుత్వానికి ,పార్టీ కి మంచి పేరు తీసుకురావాలని,మన దృష్టి భవిష్యత్తుపై ఉండాలని, మన పని మనం చేస్తే మిగిలిన పని అధిష్టానం చూసుకుంటుందని, కావున ప్రజల కోసం కార్యకర్తలు కార్యకర్తల కోసం పార్టీ పనిచేస్తుందని అందుకు వారిదిగా చమర్తి జగన్మోహన్ రాజు అనే నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా మన రాష్ట్ర రథసారథి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సంవత్సర కాలంలోనే పింఛన్లు భారీగా పెంచడం గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇవ్వడం, తల్లికి వందనం ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ టిడిపి ప్రభుత్వంలో 15000 ప్రతి ఒక్కరికి చెల్లించడం, మరియు గ్రామాల అభివృద్ధికి త్రాగునీరు సిమెంట్ రోడ్లు మరెన్నో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చేస్తున్నామన్నారు. అంతేకాకుండా మన ముఖ్యమంత్రివర్యులు ఒంటిమిట్టకు ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కావున ఒంటిమిట్ట ప్రజలు కార్యకర్తలు మనం తెలుగుదేశం పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని ఒంటిమిట్టలో తెలుగుదేశం జెండా రెపరెపలాడాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్, గ్రామ కమిటీ అధ్యక్షులు, మరియు మండల ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, ముఖ్యంగా ప్రజలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

## మంత్రికి అభినందనలు తెలిపిన ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్

**రాయచోటి,మేజర్ న్యూస్:**విద్యా బస్సులపై గ్రీన్ టాక్స్ తగ్గింపు నిర్ణయంపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జేఏసీ%-% డెమోక్రటిక్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసిన అభినందనలు తెలిపారు.అనంతరం మంత్రికి పలు అంశాలపై వినతి పత్రం అందజేశారు. కరోనా కాలంలో రెండు సంవత్సరాల పాటు స్కూల్స్ మూతబడిన నేపథ్యంలో వాడుకలో లేనైనప్పటికీ విద్యా బస్సులకు పన్నులు, బీమా ఖర్చులు చెల్లించాల్సి వచ్చిందని లేఖలో పేర్కొన్నారు. (విద్యా బస్సులు) రోజుకు కేవలం 50-60 కిలోమీటర్లకే పరిమితమవుతాయని, సంవత్సరం పొడవునా 220 రోజులు మాత్రమే నడుస్తాయని, గరిష్ఠంగా 15 ఏళ్లలో 2 లక్షల కిలోమీటర్లకే వాడుక ఉంటుందని వివరించారు.ఈ నేపథ్యంలో తెలంగాణలో చేపట్టిన విధానాల మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా వాహనాల జీవితకాలాన్ని రెండు సంవత్సరాలు పొడిగించాలని మంత్రి గారిని కోరుతూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల అసోసియేషన్ జేఏసీ కన్వీనర్ మదన్మోహన్ రెడ్డి, కో కన్వీనర్ మోహన్ రావు, తులసి ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు, డెమోక్రటిక్ సభ్యులు పాల్గొన్నారు.



## ఈ వ్యక్తి పేరు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



పీలేరు మేజర్ న్యూస్: ఈ వ్యక్తిని 1977లో జనతా రామచంద్రారెడ్డి అని పిలిచేవారు. కేంద్రంలో జనతా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ రాష్ట్రపతి స్వర్గీయ నీలం సంజీవరెడ్డి కు ప్రథమ శిష్యుడు 1977లో నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం నుండి సంజీవరెడ్డి పోటీ చేసినప్పుడు ఆయన గెలుపుకు కీలకపాత్ర పోషించారు. ఆ పార్టీ కనుమరుగు కావడంతో మీసాల రామచంద్రారెడ్డి అని పిలిచేవారు ప్రస్తుతం పెద్దాయనగా పిలవబడుతున్నారు 1977నుండి ఇప్పటివరకు రాజకీయాలలో తిరుగులేని ఎదురులేని నాయకునిగా ఉన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాజకీయ జీవితం ప్రసాదించినది పీలేరు నియోజకవర్గం ఈ నియోజకవర్గ 2004 వరకు సదుం సోమల పీలేరు రొంపిచర్ల చిన్నగొట్టిగల్లు యరా వారి పాలెం మండలాలతో పాటు కేవీ పల్లి మండలంలోని ఆరు పంచాయతీలు ఉండేవి. మూడు పర్యాయాలు ఆయన శాసనసభ్యుడిగా ఉన్నారు. 2009లో నియోజకవర్గాల స్వరూపం మారడంతో ఆయన పుంగనూరు నియోజకవర్గం నుండి వరుసగా నాలుగు సార్లు శాసనసభ్యుడిగా ఉన్నారు. మొత్తం ఏడు పర్యాయాలు ఆయన శాసనసభ్యునిగా ఉన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అటవీ శాఖ మంత్రి గాను, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ అటవీ గనుల శాఖ మంత్రిగా ఉన్నారు. సంవత్సరం ముందు జరిగిన ఎన్నికలలో వైసిపి 175 స్థానాలు గాను 11 సీట్లు మాత్రమే వచ్చాయి ఇందులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గెలవడం కోస మెరుపు.

## నేటి నుండి శ్రీ ఓబులేసు స్వామి దేవరెద్దు ఏలుపు మహోత్సవం

- గొల్లపల్లె బోడెంవారి దేవర ఎద్దు

ఇలుగాపులు,గ్రామ పెద్దలు వెల్లడి



పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : నేటి నుండి ఓబులేసు స్వామి దేవరెద్దు ఏలుపు మహోత్సవం భక్తి శ్రద్దల మధ్య ఘనంగా కొనసాగుతుందని గొల్లపల్లె బోడెంవారి దేవర ఎద్దు ఇలుగాపులు,గ్రామ పెద్దలు భక్తాదులు తెలిపారు. అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లె నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం, శివపురం గ్రామం,గొల్లపల్లి నందు దేవర ఎద్దు ఏలుపు మహోత్సవము అంగరంగ వైభవంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా 14 వతేది శనివారము, 15వ తేదీ ఆదివారం వరకు ఎద్దు ఏలుపు మహోత్సవం కొనసాగుతుందన్నారు. ఇందులో శనివారం సాయంత్రం 7 గంటల నుండి ఎద్దు ఏలుపు మహోత్సవము ఏడు నాణెములతో ప్రారంభమవుతుందన్నారు.బాణసంచాతో అత్యంత వైభవంగా జరిగే ఏలుపుకు భక్తాదులు,ప్రజలు విచ్చేసి ఎద్దు ఏలుపులో పాల్గోని తీర్థప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.అలాగే ఆదివారం ఉదయం 7 గంటల నుండి ఎద్దు బక్కున్ని ఎన్నుకోబడునని తెలిపారు.ఏలుపు కార్యక్రమంలో పాల్గొనే భక్తులందరికీ శనివారము సాయంత్రం నుండి ఆదివారం సాయంత్రం వరకు భారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతుందని వెల్లడించారు.

## విద్యా సంవత్సరం ప్రారంభంలో నే విద్యా కానుక కిట్లు: భారతి



రాజంపేట మేజర్ న్యూస్: విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల పున ప్రారంభం సందర్భంగా సకాలంలో శ్రీరాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యారాలు భారతి తెలిపారు. రాజంపేట మండలం కొత్త బోయినపల్లి ఎస్ జె ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో కిట్ల పంపిణీ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మొదటి రోజే విద్యార్థులకు శ్రీ రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేశామని, కార్పొరేట్ పాఠశాల కంటే దీటుగా వసతులు, విద్యా బోధన ఉన్న తమ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని సమీప నివాస ప్రాంతాల్లో ఉన్న తల్లిదండ్రులకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు పి.జనార్ధన్,బి.శేషగిరి,ఎస్.వి. రామరాజు, ఏ.శివ ప్రసాద్ గౌడ్,యస్.ప్రభాకర్ రావు, యం.చెన్న కేశవులు,పి.విజయ భాస్కర్,ఓబులేసు, శ్రీరాములు, అనిల్, రాజయ్య,ఈశ్వర్ నాయక్,ప్రసాద్,అమరావతి,దార్ల శ్రీనివాసులు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# 7న నందలూరు రైల్వే ఇనిస్టిట్యూట్‌కు ఎన్నికలు




నందలూరు మేజర్ న్యూస్: నందలూరు రైల్వే ఇన్స్టిట్యూట్‌కి జూలై ఏడవ తేదీన ఎలక్షన్స్ జరుపుటకు గుంతకల్ సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ 12వ తేదీ న నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగినది. ఈ నోటిఫికేషన్ లో ప్రిన్సిపల్ ఆఫీసు బేరర్స్‌గా సెక్రటరీ,జాయింట్ సెక్రటరీ, ట్రెజర్ పోస్ట్ లకు పోటీ చేయవచ్చును మరియు కమిటీ మెంబెర్స్ గా ఆరుగురు పోటీ చేయవచ్చును. ఈ ఎన్నికలలో ఓటు వేయాలంటే రైల్వే ఎంప్లాయ్ డిసెంబర్ 2024 నుండి మే 2025 వరకు ఆరు నెలలు కంటిన్యూ గా రైల్వే ఇన్స్టిట్యూట్ మెంబర్షిప్ శాలరీ లో కట్ అయ్యి ఉండాలి మరియు మెంబర్షిప్ లిస్ట్ లో ఎవరి పేరు అయినా మిస్ అయ్యి ఉంటే 16.06.2025 లోపు వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ గారికి రిప్రజెంట్ చేసుకోవలెను. ఫైనల్ ఓటర్ల లిస్ట్ 17.06.25 వ తేదీన తెలుపబడును,నామినేషన్ ప్రక్రియ 19.06.25 వ తేదీ ఉదయం 10.00 గంటల నుండి 23.06.25 వ తేదీ సాయంత్రం 06.00 గంటల వరకు స్వీకరించబడును.ఎలిజిబులిటీ మెంబెర్స్ లిస్ట్ ను 25.06.25 వ తేదీన తెలుపబడును. విత్ డ్రా ఆఫ్ నామినేషన్స్ 27.06.25 చేసుకొనవచ్చును. ఫైనల్ నామినేషన్స్ లిస్ట్ ను 28.06.25 వ తేదీన తెలుపబడును. 07.07.2025 వ తేదీన ఉదయం 08.00 గంటల నుండి సాయంత్రం 04.00 గంటల వరకు ఎలక్షన్ ఓటింగ్ ప్రక్రియ జరుగును మరియు అదే రోజు సాయంత్రం 05.00 గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ జరుగునని గుంతకల్ డివిజన్ అధికారులు మరియు రైల్వే ఇన్స్టిట్యూట్ కేర్ టేకర్ సెక్రటరీ కె.విశ్వనాథ్ తెలుపడం జరిగినది.

## సోలార్ రూఫ్ టాప్‌పై ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు






రైల్వేకోడూరు మేజర్ న్యూస్: రైల్వేకోడూరు పట్టణంలోని విద్యుత్ సబేషన్ వద్ద ఏడి ఎం భాస్కర్ రావు ఆధ్వర్యంలో సోలార్ రూఫ్ టాప్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట విద్యుత్ డిఇ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులు సోలార్ రూఫ్ టాఫ్ అమర్చుకొని విద్యుత్ వినియోగంపై ప్రత్యేకంగా అవగాహన కలిగి ఉండాలని ఆయన



తెలియజేశారు. ఇందులో సోలార్ రూఫ్ టాఫ్ ఏర్పాటు చేయు ఏజెన్సీలు, వెలుగు, ఎస్బిఐ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైల్వేకోడూరు విద్యుత్ ఏడి భాస్కరరావు మాట్లాడుతూ సులభతరంగా ఉండే సోలార్ రూఫ్ టాప్ ఎంతో చక్కటి వినియోగానికి ఉ పయోగపడుతుందని రైల్వేకోడూరు ప్రజలు ఈ రూఫ్ టాప్ మ్యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని భాస్కరరావు పాల్గొన్న వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఏ ఇ లు సుబ్రహ్మణ్యం, యోగానంద్ పలువురు విద్యుత్ శాఖ సిబ్బంది లైన్మెన్లు, అసిస్టెంట్ లైన్మెన్లు వినియోగదారులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## బాధ్యతలు చేపట్టిన కోడూరు తహసీల్దార్‌గా అమర్నాథ్

రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్: రైల్వే కోడూరు తాసిల్దారుగా అమర్నాథ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇటీవల ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న తాసిల్దార్ మహబూబ్ చాంద్ సుండుపల్లికి బదిలీ కావడంతో రైల్వేకోడూరు తాసిల్దారుగా అమర్నాథ్ శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ , ఆర్ఐ లక్ష్మీదేవి వీఆర్వోలు ఆయనను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అందరికీ అందుబాటులో ఉంటూ బాధ్యతలను కొనసాగిస్తానని తహసిల్దార్ అమర్నాథ్ పేర్కొన్నారు.

## చనిపోయినవారి ఆత్మకు శాంతి చేకూరాలని క్యాండిల్స్‌తో నివాళులర్పించిన బిజెపి శ్రేణులు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్: గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ దుర్ఘటనలో అసువులు బాసిన 265 మంది ప్రయాణికుల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ .. రైల్వే కోడూరు పట్టణంలోని భుజంగేశ్వరస్వామి ఆలయ పరిసర ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ వద్ద క్యాండిల్ లతో మౌనం పాటించడం జరిగింది.చాలా బాధాకరమైన సంఘటన . చనిపోయిన వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలబడుతుందని ఆశాభావం వ్యక్తపరుస్తున్నాము.బిజెపి రైల్వేకోడూరు మండల శాఖ తరపున మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము,

# శాంతిలింగేశ్వరస్వామి సన్నిధిలో బీజేపీ నాయకులు





**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలంలో వెలసి ఉన్నటువంటి శ్రీ పార్వతీవర్తిని సమేత శ్రీ శాంతి లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ , రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, అన్నమయ్య జిల్లా ఇన్చార్జ చంద్రమౌళి మరియు మండల అధ్యక్షులు కమలాపురం మనోహర్ రెడ్డి ,బిజెపి కార్యకర్తలు అందరూ కూడా శ్రీ పార్వతీవర్తిని సమేత శాంతి లింగేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంలో స్వామి వారిని దర్శించుకోవడం జరిగినది. అనంతరం పుల్లంపేటలో కార్యకర్తలతో మరియు పుల్లంపేట గ్రామ ప్రజలతో చర్చించడం జరిగినది.ఈ సందర్భంగా పుల్లంపేటలో కర్నూల్ డెమో ట్రైన్ ని నిలుప వలసిందిగా ప్రజలు కోరారు. అలాగే శ్రీ పార్వతివర్ధిని సమేత శ్రీ శాంతి లింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు మరియు 506 సంవత్సరాలగలప్రాచీనశివాలయవిశిష్టతగురించి ఆలయ అర్చకులతో చర్చించి ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నం దుకు మాకు ఎంతో సంతోషంగా ఉంది అని తెలిపారు.అనంతరం చేనేత కుటుంబాలను పలకరించి చేనేత మగ్గాలను పరిశీలించారు. అలాగే ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ కార్యకర్తలైన కంబాల శ్రీనివాసులు, మరియు పుల్లంపేట మండల అధ్యక్షులు కమలాపురం మనోహర్ రెడ్డి,బుదారపుసతీష్, అవరుశ్రీనుసింగంనారాయణ రెడ్డి,నూకల పర మేష్,బాలాజీ గ్రామ ప్రజలు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.





# చమర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన వీరబల్లి ఎమ్మార్వో ఖాజాబీ



**రాజంపేట,మేజర్న్యూస్ :** శుక్రవారం రాజంపేట టిడిపి కార్యాలయం నందు వీరబల్లి మండల ఎమ్మార్వో ఖాజాబీ రాజంపేట పార్లమెంట్ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. అనంతరం వీరబల్లి మండల సమస్యల గురించి చర్చించడం జరిగినది.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ వీరబల్లి మండల ప్రజలకు అందు బాటులో ఉంటూ,రైతు సమస్యలను,ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్వోకి సూచించడం జరిగింది.

# ఘనంగా రాజ్యసభ సభ్యులు పుట్టినరోజు వేడుకలు



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు అరవపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం కూడలి వద్ద మండల జెసిఎస్ కన్వీనర్ మరియు కో ఆప్షన్ నెంబర్ కలిముల్లా ఖాన్ ఆధ్వర్యంలో మన నందలూరు ముద్దుబిడ్డ వైఎస్ఆర్సిపి రాజ్యసభ సభ్యులు శ్రీ మేడా రఘునాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు భావన శ్రీధర్ గౌడ్, సుభాన్ భాష,ఎలుమలైసర్పంచులు మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ ఇబ్బు వైసీపీ సీనియర్ నాయకులు బుసిరెడ్డిరాజశేఖర్రెడ్డిగంగిరెడ్డి నరసింహారెడ్డి విజయుడు వార్డ్ రాజశేఖర్, శంకర మెంబర్లు,వైయస్సార్ సిపి నాయకులు, భూషణ పసుపులేటిసుధాకర్శర్మ,సురేష్ సుబ్రహ్మణ్యం రెడ్డి మండల మహిళా నాయకులు పల్లె మాధవి రెడ్డి శ్రీవాణి దేవి అమ్ములు లక్ష్మీదేవి,, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎయిరిండియా విమాన ప్రమాదం అత్యంత బాధాకరం

– డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి దిగ్భ్రాంతి – మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్తున్న ఎయిరిండియా విమానం ప్రమాదానికి గురై 265 మంది మృతి చెందడం హృదయ విదారకమని విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు,స్వర్ణకారుల సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు,లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి టేకాఫ్ అయిన కొన్ని నిమిషాలకే విమానం ప్రమాదానికి గురికావడం అందులో ప్రయాణిస్తున్న 169 మంది భారతీయులు,53 మంది బ్రిటన్ వాసులతో కలిపి 241మంది,అదేవిధంగా విమానం కూలిన బీజే వైద్య కళాశాల వసతి గృహం నందు 24 మంది విద్యార్థులతో మొత్తం 265 మంది మృత్యువాత పడడం తనను కలచి వేసిందన్నారు.ఈ ప్రమాదంతో నరేంద్ర మోడీ,ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,దేశ ప్రజలంతా దిగ్భ్రాంతికి లోనయ్యారన్నారు.ప్రమాదస్థలాన్ని ప్రధాన నరేంద్ర మోడీ,గుజరాత్ ముఖ్యమంత్రి





భూపేంద్ర పటేల్,కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్నాయుడు సందర్శించి అనంతరం మృతుల కుటుంబాలను ఓదార్చడం జరిగిందన్నారు.ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు తనప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని,ఆ భగవంతుడు వారికి మనోధైర్యం కల్పించాలన్నారు.ప్రమాదం జరిగిన చోట భయానక పరిస్థితులు నెలకొన్నాయన్నారు.ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా విమానయాన శాఖ విమానాలలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# గిరిజన బాలుర వసతి గృహ ప్రిన్సిపాల్గా వి సుబ్రహ్మణ్యం బాధ్యతలు

**పీలేరు మేజర్న్యూస్ :** పీలేరు లోని మదనపల్లి మార్గంలో గిరిజన వసతి నిర్వహణ మరియు పాఠశాల ప్రిన్సిపల్గా వి సుబ్రహ్మణ్యం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇతను అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన బాలికల పాఠశాలలో వసతి గృహంలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఆర్ ప్రసాద్ రావు నెల్లూరు జిల్లాలోని కొడవలూరు కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ వసతి గృహంలోను, పాఠశాలలోనూ మంచి భోజనం వసతి తో పాటు విద్యాభివృద్ధికి విద్యార్థులు క్రమ శిక్షణకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.



మెనూ ప్రకారం భోజనం ఇస్తున్నామని విద్యార్థులకు చక్కటి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నామని, ఉత్సాహవంతులైన పిల్లలకు క్రీడారంగంలో కూడా రాణిస్తున్నామని ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం తెలిపారు.

# విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

– మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ వెల్లడి

**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు అల్లాహ్ ధైర్యాన్ని ఇచ్చి తోడుగా నిలవాలని శుక్రవారం మసీదులో ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా అల్లాను ప్రార్థించడం జరిగిందని మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తెలిపారు.మదనపల్లె మండలం,సీటీఎం క్రాస్ రోడ్డు పంచాయతీ,నూరానీ మసీదులో స్థానిక ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.స్థానిక ముస్లింలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆహ్వానం మేరకు మసీదులో ప్రార్థనలు చేశారు.ముందుగా నిస్సార్ అహమ్మద్ కు స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.ప్రార్థనలు అనంతరం నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ గురువారం గుజరాత్ లోని అహమ్మదాబాదులో జరిగిన విమానం ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాదంలో సుమారు 265 మంది మృతి చెందారనే విషయం ఎంతో భాదించిదన్నారు.ప్రమాదంలో ఆప్తులను కోల్పోయిన వారందరూ తీవ్ర దుఃఖంలో వున్నారని వారందరికి ప్రజలంతా ఏకమై అండగా నిలవాలని కోరారు.ఈ ఘటనలో తమ వారిని కోల్పోయిన వారు త్వరగా మామూలు స్థితికి రావడానికి అల్లాహ్ దీవెనలు ఇవ్వాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ సంద ర్భంగా స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశమై చర్చలు జరిపారు.నిస్సార్ అహమ్మ దుతో పాటు ముతవల్లిమహబూబ్బాషా, వైఎస్సార్సీపీయువనేతఖాదర్,జాకీర్ భాయ్, ఐలు,డిష్బాబా,రహమతుల్లా, షంషీర్, షఫివుల్లా, యూ నస్, నవాజ్, షానవాజ్, జబివుల్లా, రియాజ్ ,ఖిజార్ఖాన్,యాసిన్, అబ్దుల్లా మసీదుకమిటీ పెద్దలు పాల్గొన్నారు.



# నూకాలమ్మ తిరుణాలలో పాల్గొన్న ముక్కా వరలక్ష్మీ



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం రామాపురం గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్నటువంటి నూకాలమ్మ తిరుణాల కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకురాలు ముక్కా వరలక్ష్మికి గ్రామస్తులు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి, అనంతరం పూలమాలలు, శాలవాలతో సత్కరించి తీర్థప్రసాదాలు ఇచ్చి మా ఆహ్వానాన్ని మన్నించి మా గ్రామానికి విచ్చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, రెడ్డయ్య నాయుడు, నరసింహులు నాయుడు, వెంకటసుబ్బయ్య యాదవ్, సిద్ధవటం చిన్న, సీనియర్ నాయకులు సంజీవ్ గాంధీ నాయుడు, కర్ణం రాజా నాయుడు,కాపెర్ల రాఘవ మణిరెడ్డి, తిప్పాయపల్లె అంజిరెడ్డి, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ దరఖాస్తుల ఆహ్వానం

**రాజంపేట,మేజర్‌న్యూస్** : రాజంపేట రెవెన్యూ డివిజన్ కు సంబంధించి సబ్ డివిజనల్ విజిలెన్స్ , మానిటరింగ్ కమిటి యొక్క నూతన కార్యవర్గము యేర్పాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే జారి చేయబడిన జి.ఓ.యం.ఎస్. సంఖ్య :99, సాంఘిక సంక్షేమ శాఖ, తేది: 09.12.2015 నందు పొందుపరచిన మార్గదర్శకాల మేరకు షెడ్యూల్డ్ కులాలు /షెడ్యూల్డ్ తెగల సంఘముల నుంచి ఇద్దరు మరియు షెడ్యూల్డ్ కులాల /షెడ్యూల్డ్ తెగలకు సంబంధించని ప్రభుత్వేతర వర్గములకు సంబంధించి ఇద్దరు సభ్యుల నియామకము కొరకు అర్హులైన, సామాజిక స్పృహ కలిగిన మరియు వివాద రహితులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు పొందగోరడమైనది. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులు 17.06.2025 లోపల రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయమునందు సమర్పించవలసియున్నది..

# ప్రతి సచివాలయం పరిధిలో గుర్తించిన ప్రదేశాలలో మాస్ యోగా నిర్వహించాలి

## క్యూఆర్ కోడ్ ద్వారా పార్టిసిపెంట్స్ అటెండెన్స్ తప్పనిసరిగా నమోదు కావాలి – జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

**రాయచోటి ,మేజర్‌న్యూస్:** ఈనెల 14న జిల్లావ్యాప్తంగా ప్రతి సచివాలయం పరిధిలో ఇప్పటికే గుర్తించిన ప్రదేశాలలో మాస్ యోగా కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్వహిస్తున్న యోగాంధ్ర 2025 మాసోత్సవాలలో భాగంగా 14న జిల్లావ్యాప్తంగా నిర్వహిం చాల్సిన మాస్ యోగా కార్యక్రమ నిర్వహణపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్లు ఆర్డిఓ తాసిల్దారులు ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డిఎల్డిఓలు, ఎంఈఓలు, యోగా మాస్టర్ ట్రైనర్లు, పంచాయతీ సెక్రటరీలు తదితరులతో జేసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకో వాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జేసీ మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో మే 21వ తేదీ నుంచి వివిధ రకాలుగా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు జిల్లాలో మొత్తంగా 7.50 లక్షల మందితో యోగా నిర్వహించడమే మన లక్ష్యం. ఇందుకు గ్రామ వార్డు ప్రతి సచివాలయం పరిధిలో కనీసం 9 ప్రదేశాలను ఇప్పటికే గుర్తించడం జరిగిందని, వాటిని వెంటనే జియో టాగింగ్ చేయాల న్నారు. ఆయా ప్రదేశాలలో మరియు ప్రతి పాఠశాల, వసతి గృహాలు, కళాశాలలో 14న రెండవ



శనివారం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు మాస్ యోగా కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. ఇందుకు నేడే తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. యోగా శిక్షకులు, పాల్గొనే వారందరికీ తప్పనిసరిగా సమాచారం అంద జేయాలన్నారు. తాసిల్దార్, ఎంపీడీ, పంచా యతీ సెక్రెటరీ, ఎంఈఓలు సమన్వయంచేసుకోవాలని,అలాగేపట్టణ ప్రాంతంలోమున్సిపల్‌కమిషనర్లు, వార్డు సెక్రటరీలు సమన్వయం చేసుకోవాలని చెప్పారు.

సిటిజన్ ట్రైనింగ్ అటెండెన్స్ నమోదు : ఈ మెగా మాస్ యోగా కార్యక్రమంలో పాల్గొన్న పార్టిసిపెంట్స్ అందరిని క్యూఆర్ కోడ్ ద్వారా అటెండెన్స్ తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. జిల్లాలో జూన్ 2 నుంచి 9 వరకు జరిగిన మొదటి దశ అటెండెన్స్ ఇంకను 58 శాతం పూర్తి చేయాల్సి ఉందని, నేడే దానిని పూర్తి చేయాలని సూచించారు. అలాగే జూన్ 3 నుంచి చేపట్టిన రెండవ దశ అటెండెన్స్ కూడా వందశాతం పూర్తి చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా మొదటి రెండు దశలలో యాప్ లో అటెండెన్స్ ఏ విధంగా నమోదు చేయాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డిఏ, డ్వామా పీడీలు సత్యనారాయణ, వెంకటరత్నం, అడిషనల్ డిఎంహెచ్ఓ శైలజ, బీసీ వెల్ఫేర్ అధికారి సురేష్, సమాచార శాఖ డిపిఆర్ఓ పురుషోత్తం, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తాసిల్దార్లు, ఎంపీడీఓలు, ఎంఈవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిపిని కలిసిన ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీగా పూర్తిస్థాయి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హరీష్ కుమార్ గుప్తాను శుక్రవారం నాడు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర నాయుడు డిజిపి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగన్వాడీ చిన్నారులకు ఫ్రీ స్కూల్ పుస్తకాల పంపిణీ



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గ పరిధిలో ని మూడు మండలాలకు చెందిన 173 అంగన్వాడి సెంటర్లకు చిన్నారుల ఫ్రీ స్కూల్ పుస్తకాలను సిడిపిఓ సుజాత పంపిణీ చేశారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మూడేళ్లు నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడీలో చేర్పించి ప్రీస్కూల్ ప్రాముఖ్యత, సిలబస్, పిపి వన్, పీపీటు బుక్స్ గురించి అవగాహన పెంచాలన్నారు. అంగన్వాడీలలో ఇప్పటికే చిన్నారుల అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టి అంగన్వాడి సెంటర్ 9 గం నుండి నాలుగు గంటల వరకు నిర్వహించేలా చర్యలు చేపట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రమణమ్మ, శాంతమ్మ, చంద్రకాంతమ్మ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె ఎస్సైగా ఉమామహేశ్వర్ రెడ్డి బాధ్యతలు

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఉమామహేశ్వర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ లోకేష్‌రెడ్డిబదిలీపైచిత్తూరువెళ్ళగా ఆస్థానంలో ఉమామహేశ్వర్ రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి తో పాటు బదిలీ ఎస్సై లోకేష్ రెడ్డిలో స్టేషన్లో పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు కాపాడటంతోపాటు నేర రహిత సమాజం కోసం పోలీసు సిబ్బంది, స్థానిక రాజకీయ నాయకులు, ప్రజలు, మహిళా పోలీసులు సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు నాగేశ్వరరావు, నరసింహులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నేడు విద్యుత్‌కి అంతరాయం

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** నేడు రాజంపేట టౌన్, సరస్వతిపురం, తాళ్లపాక, బ్రాహ్మణపల్లి, తాళ్లపాక, ఆకేపాడు, నందలూరు సబ్ స్టేషన్స్ నందు 11కె.వి ఫీడర్‌కు సమీపంలో ఉన్నటువంటి చెట్లు తొలగించే కార్యక్రమం మరియు మరమ్మత్తులు చేయదలచాము. కావున రాజంపేట, నందలూరు టౌన్ తాళ్లపాక, బ్రాహ్మణపల్లి, ఆకెపాడు, పుల్లంపేట మండలంలో కూడా చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలు మరియు పరిసర గ్రామీన ప్రాంతాలలో 'విద్యుత్ సరఫరా' ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిలిపి వేయబడును. కనుక వినియోగ దారులు విద్యుత్ సంస్థకు సహకరించ వలసినదిగా డి ఈ ఈ సురేంద్రనాథ్ కోరడం అయినది.

# విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్న ఉమ్మడి కూటమి ప్రభుత్వం



**వాల్మీకిపురం మేజర్ న్యూస్ :** వాల్మీకిపురం మండలం గండబోయినపల్లి గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనివిద్యార్థులకు శుక్రవారం పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లత స్థానిక టిడిపి నాయకులు పులి సత్యనారాయణ రెడ్డి పాంశాలప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యా ర్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్ని ఈ సందర్భంగా పులి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యవస్థకు అధిక ప్రాధాన్యతనిస్తున్న పార్టీ టిడిపిఅని, ప్రభుత్వ పాఠశాలలోవిలువలతో కూడిన సాంకేతిక విద్యను అందిస్తూ విద్యార్థులుఅన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనేలక్ష్యంతో తెలుగు దేశం ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో అమ్మ బడితల్లికివందనం పేరుతోకుటుంబంలోఎంతమంది విద్యార్థులు ఉంటే అంత మందికి ప్రభుత్వం అమ్మ ఒడి, తల్లికివందనంహామీనినెరవేర్చే దిశలో ప్రయాణిస్తుందనిఅన్నారు.ఇదివరకు ప్రభు త్వం పాఠశాలఅభివృద్ధిపేరుతో విద్యార్థుల విద్యను నిర్లక్ష్యంచేసిందనినేడు ప్రభుత్వం పాఠశాలలో విద్యాసామాగ్రిసరైనసమయంలోవిద్యా ర్థులకు అందజేసి వారి అభివృద్ధికి తోడ్పడు తుందనిఅన్నారు.గండబోయిన పల్లిటిడిపి యూనిట్ఇంచార్జ్అమర్నాథ్‌రెడ్డి, ఇట్లం వారి పల్లిసత్యారెడ్డి,దొరబాబురెడ్డి ఉపా ధ్యా యిని ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

## పూల వ్యాపారి షేక్ సాగు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన టిడిపి యువనేత మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి



**చిన్నమండెం మేజర్ న్యూస్ :** చిన్నమండెం మండలానికి చెందిన పూల వ్యాపారి షేక్ సాగు మృతి పట్ల మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి దిగ్భ్రాంతివ్యక్తంచేస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు, టిడిపి యువ నాయకుడు నిశ్చల్ నాగిరెడ్డిమృతుడిభౌతికకాయాన్ని సందర్శించి, ఘన నివాళులు అర్పించారు.మృతుడి కుటుంబానికిప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# పీలేరు మార్కెట్ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన హరినాథ్

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిగా హరినాథ్ శుక్రవారంబాధ్యతలు స్వీకరించారు. ఇదివరలో కుప్పంలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తు బదిలీపైఇక్కడికివచ్చారు. ఇక్కడ కార్యదర్శిగా పనిచేస్తున్న కుమార్ వాయల్పాడుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కార్యదర్శి హరినాథ్ మాట్లాడుతూ పీలేరు మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతుకృషి చేస్తానని దీనికి తోడుఇటీవలపాలకవర్గం కూడా ఏర్పడిందని మార్కెట్ కమిటీ ఆవరణంలో జరుగుచున్న వారపుగొర్రెలపశువులసంతలో మూగజీవాలకు త్రాగునీటి సౌకర్యం, వర్షాలు వస్తే అవి తడవకుండాషెడ్లు నిర్మాణం, క్రయవిక్రయదారులకు కనీస మౌలిక వసతులు కల్పిస్తామని, పాలకవర్గంతో కలిసి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని హరినాథ్ తెలిపారు.



# మిట్స్ కళాశాలలో మైక్రో సర్వీసెస్ ఆర్కిటెక్చర్ అంశంపై వర్కుషాప్





**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎం.సీ.ఏ విభాగం వారు శుక్రవారం జెనరేటివ్ ఏ.ఐ యూసింగ్ మైక్రో సర్వీసెస్ ఆర్కిటెక్చర్ అనే అంశంపై వర్కుషాపును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులిపూర్ణ శేఖర్ రెడ్డి ,డైరెక్టర్,రెజ్ల్ టెక్నాలజీ,బెంగళూరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోనోలిత్స్,మైక్రోసర్వీసెస్ మరియు మోడరన్ ఆర్కిటెక్చర్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.మనం ఒక వెబ్ పేజీని తయారు చేయుటకు మోనోలిత్స్ ఆర్కిటెక్చర్ అవసరమని,ఈ వెబ్‌పేజీలో వివిధ మోడ్యూళ్లను తయారు చేయుటకు ఈ మైక్రోసెర్విస్ ఆర్కిటెక్చర్స్ అవసరమన్నారు.అప్లికేషన్ యొక్క ఆర్కిటెక్చర్ దాని పనితీరు,స్కేలబిలిటీ మెయింటెనబిలిటీకి కీలకం అని,డెవలపర్‌లు తమ ప్రాజెక్ట్ అవసరాలకు సరిపోయేదాన్ని కనుగొనడానికి మోనోలిథిక్,మైక్రోసర్వీసెస్ వంటి విభిన్న నిర్మాణంపై దృష్టిపెట్టాల న్నారు. ఇటీవల,అమెజాన్ ఒక కేస్ స్టడీని పంచుకుంది,ఇది మైక్రోసర్వీసెస్ అనుసరించడం ద్వారా వారు 90 శాతం ఖర్చును ఎలా ఆదా చేశారో హైలైట్ చేసింది.కొన్ని సంస్థలు మైక్రోసర్వీస్‌లను స్వీకరించడం ద్వారా మౌలిక సదుపాయాల ఖర్చులపై 30 శాతం వరకు ఖర్చు ఆదా చేసినట్లు కూడా నివేదించాయన్నారు.ఉత్తమ నిర్మాణం అనేది ఆత్మాశ్రయమని ప్రాజెక్ట్ యొక్క నిర్దిష్ట అవసరాలపై ఆధారపడి ఉంటుందని ఇదిరిమైండర్‌గాపనిచేస్తుందన్నారు.ఆధునిక సాంకేతిక ల్యాండ్‌స్కేప్‌లో సర్వర్‌లెస్ కంప్యూటింగ్ యొక్క పరివర్తన సామర్థ్యాన్ని విద్యార్థులకు వివరించారు.ఈప్లాట్‌ఫారమ్‌లుడెవలపర్‌లు ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్ గురించి ఆలోచన లేకుండా అప్లికేషన్‌లను రూపొందించడంపై దృష్టి పెట్టడానికి ఎలా సహాయపడతాయో వివరించారు.ఈ టెక్నాలజీపైమంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు వీటిపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్,కో-ఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు,ఉపాధ్యాయులకు పాఠశాలల పునః ప్రారంభోత్సవ శుభాకాంక్షలు

### విస్టం సీబీఎస్ఈ స్కూల్ కరస్పాండెంట్ ప్రదీప్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు విస్డం సిబిఎస్ఈ స్కూల్ నూతన విద్యాసంవత్సరం.. నూతన ఉత్తేజంతో.. విద్యా వికాసాన్ని, నైతిక విలువల్ని, శాస్త్రీయ దృక్పథాన్ని, దేశభక్తిని, గొప్ప విద్యా బోధనలతో విద్యార్థుల ఉజ్వల భవి ష్యత్తుకు బంగారు బాటలు వేయాలని.. ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని.. విద్యా ర్థులను సమగ్రాభివృద్ధికి కృషిచేయాలని మనసారా కోరుకుంటూ నూతన విద్యా సం వత్సర శుభాకాంక్షలు. అంతేకాకుండా మా విస్డం సిబిఎస్ ఈ స్కూల్ యొక్క ప్రత్యేకతలు నూతన విద్యావిధానానికి అనుగుణంగా అత్యాధునిక వసతులతో నూతన భవన సముదాయం,విశాలమైన క్లాస్ రూమ్స్ డిజిటలైజ్డ్ క్లాసులు నిర్వహించడం. స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ,ఇతర రాష్ట్రాల నుండి నైపుణ్యం కల్గిన ఉపాధ్యాయులచే విద్యాబోధన, ల్యాంగ్వేజ్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, ఎల్సిడి ప్రొజెక్టర్ల ద్వారావిద్యాబోధన.అనుభవంకల్గిన పిఈటిల ద్వారా గేమ్స్ నందు శిక్షణ,పిల్లల మానిసిక ఉల్లాసానికి ఆహ్లాదకరమైన ఆట స్థలము, పిల్లల చదువుపైన వ్యక్తిగత శ్రద్ధ చూపించడం సాయంత్ర వేళల్లో క్లాస్ టీచర్చే స్టడీ అవర్స్.పిల్లలలో సృజనాత్మకత పెంపొందించడం.కమ్యూనికేషన్‌స్కిల్స్‌ను‌అభివృద్ధి చేయడం పిల్లలను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడం.పిల్లలభద్రత విషయంలో ప్రాధాన్యత పిల్లల ఆశయాలను నేరవేర్చి స్కూల్ విస్డం సీబీఎస్ఈ స్కూల్ కే మాత్రమే సాధ్యం.

# విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి

- 13000 కాదు ఇచ్చిన మాట ప్రకారం 15000 తల్లుల ఖాతాలో జమ చేయాలి
- కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ డిమాండ్

**పీలేరు మేజర్ న్యూస్ :** తల్లికి వందనం పథకం పేరుతో కూటమి ప్రభుత్వం తల్లులను మోసం చేస్తోంది అని అదేవిధంగా విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెలఅమృత్ తేజ స్థానిక పీలేరులో ఆయన నివాసం నందు ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మద్దెల.అమృత్ తేజ మాట్లాడుతూ తల్లికి వందనం అమలు చూస్తుంటే కూటమి ప్రభుత్వం కాస్త కోతల ప్రభుత్వంగా మారిందనీ తల్లికి వందనం అమలలో తేటతెల్లమైంది అని అన్నారు. కూటమి ప్రభుత్వ హామీలు చూస్తే కోటలు దాటాయి అమలులో మాత్రం గడపలు దాటలేకపోతున్నాయి అని ఎద్దేవాచేశారు. ఎన్నికల సమయంలో నీకు 15 వేలు నీకు 15 వేలు నీకు 15 వేలు అంటూ నాడు ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టి నేడు 13వేలతో సరిపెట్టిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది అని తెలియజేశారు. ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు జమ చేస్తానని చెప్పి తల్లులను వంచనకు గురి చేయడం తగదన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని పాఠశాలలో చదివే విద్యార్థులు సంఖ్యను యూడైస్ కోడ్ రూపంలో రాష్ట్రాల వారీగా పాఠశాల విద్యార్థుల సంఖ్యను అధికారికంగా మెయింటైన్ చేయడం జరుగుతుందని, అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థుల సంఖ్య 87 లక్షల 41 వేల 885 అని వెబ్ సైట్ గణాంకాలు చెబుతున్నాయనీ కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 67 లక్షల 27 వేల 164 అని ప్రకటన చేసి వారికి కేవలం 8,745 కోట్ల రూపాయలను మాత్రమే విడుదల చేయడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యూడైస్ కోడ్




చూపుతున్న అధికారిక లెక్కల ప్రకారం చూస్తే రాష్ట్రంలో ఇంకా 20 లక్షల 14 వేల 819 మంది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం 87 లక్షల 41 వేల 885 విద్యార్థులకు కేటాయించాల్సిన13112 కోట్ల రూపాయలు విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తప్పుడు లెక్కల వల్ల అర్హత ఉండి కూడా అర్హతనుకోల్పోతున్నమిగిలిన20లక్షల14వేల819 మంది విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఎన్.ఎస్.యూ.ఐ తరపున డిమాండ్ చేశారు. లేని పక్షంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగానిరసనప్రదర్శనలకుపిలుపునిస్తాముఅని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చీకటిపల్లి.సాయి సంపత్ కుమార్,నాయకులు చందు పాల్గొన్నారు.

# 90 శాతం సబ్సిడీతో రైతులకు విత్తనాలు అందించాలి

- నకిలీ మందులు విత్తనాలను అరికట్టాలి - తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన రైతు సంఘం నాయకుడు



**సంబేపల్లి మేజర్ న్యూస్:** ఖరీఫ్ సీజన్లో రైతులు పంటలు సాగు చేసుకునేందుకు వేరుశనగ వరి, సన్ ఫ్లవర్, టమోటా, మిరప తదితర విత్తనాలను 90 శాతం సబ్సిడీతో అందజేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సంబేపల్లి తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డితో రైతు సమస్యలపై చర్చించి వినతి పత్రం అందజేశారు. గత ఏడాది అధికారుల నిర్లక్ష్యంతో రైతులు ఎంతో నష్టపోయారని ఈ ఏడాది అలా జరగకుండా సంబంధిత శాఖ అధికారులతో చర్చించి రైతులకు కావలసిన వనరులను సమకూర్చాలన్నారు. గత సంత్సరంలో జిల్లాలో నకిలీ మందులు , విత్తనాలు సరఫరాతో చాలామంది రైతులు నష్ట పోయారని ఈ ఏడాది అలా జరిగితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. నాలుగు సంవత్సరాలుగా ఆర్టికల్చర్ రైతులు దిగుబడి రాక వచ్చిన అరకొర దిగుబడికి మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోయారన్నారు. అకాల వర్షాలతో పెట్టిన పంటలు చేతికి రాక తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుని అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం రైతులకు ఇన్సూరెన్స్, ఇన్పుట్ సబ్సిడీ అన్నదాత సుఖీభవ, త్వరగా రైతుల ఖాతాలో జమ అయ్యేలాచూడాలన్నారు. తాసిల్దార్ స్పందించి రైతులను అధికారులను సమన్వయం చేసి సమావేశాలను నిర్వహించి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఏరియా రైతు సంఘం అధ్యక్షులు హరినాథ్ నాయుడు సంబేపల్లె మండల గౌరవ అధ్యక్షుడు అర్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోరం సభ్యులు లేక మండల సర్వసభ్య సమావేశం 18వ తేదీకి వాయిదా



**సుండపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాల యంలో శుక్రవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశానికి సరిపడ కోరం సభ్యులు లేక మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ రాజమ్మ,ఎంపీడీవో సుధాకర్ రెడ్డిలు తెలిపారు. ఈ సమావేశం ఈనెల 18వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు పాత్రికేయ మిత్రులు హాజరుకావాలని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తెలిపారు.

# రేపు ఉచిత రక్తదాన శిబిరం..



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ప్రపంచ రక్తదాతల దినోత్సవంను పురస్కరించుకొని హెల్పింగ్ మైండ్స్ టీమ్ ఆధ్వర్యంలో ములకలచెరువు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వెనుక వైపు ఉన్న ఎంపీపీ పాఠశాల ఆవరణంలో ఉచిత రక్త వర్గీకరణ మరియు రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 9 గంటల నుండి 3గంటల వరకు నిర్వహించబడునని హెల్పింగ్ మైండ్స్ టీం సభ్యులు పఠాన్ ముస్తఫా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం జరిగే రక్త వర్గీకరణ, రక్తదాన శిబిరంలో స్థానిక యువకులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ప్రతి ఒక్కరూ తమ బ్లడ్ గ్రూపును ఉచితంగా తెలుసుకో వచ్చునని, అలాగే రక్తదానం కార్యక్రమంలో పాల్గొన వచ్చునని ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

# ఏడి భాస్కర రావు ఆధ్వర్యంలో సోలార్ రూఫ్ టాప్ పై ప్రత్యేక అవగాహన సదస్సు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరులోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏ డి ఎం భాస్కరరావు ఆధ్వర్యంలో సోలార్ రూఫ్ టాప్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట విద్యుత్ డి ఈ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులు సోలార్ రూఫ్‌టాఫ్‌అమర్చుకొనివిద్యుత్ వినియోగంపై ప్రత్యేకంగాఅవగాహనకలిగిఉండాలని ఆయన సమావేశంలో తెలియజేశారు. ఇందులో సోలార్‌రూఫ్ ఆఫ్ ఏర్పాటు చేయు ఏజెన్సీలు, వెలుగు సిబ్బంది ,బ్యాంక్ అధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.రైల్వే కోడూరువిద్యుత్ఏడి భాస్కరావు మాట్లాడుతూ సులభతరంగా ఉండే సోలార్ రూఫ్ టాప్ ఎంతో చక్కటి వినియోగానికి ఉపయోగపడుతుందని రైల్వేకోడూరు ప్రజలు ఈ రూఫ్ టాప్ మ్యాప్ ను సద్వినియోగం చేసుకోవాలనిభాస్కరరావుపాల్గొన్నవారికి సూచించారు. కార్యక్రమంలోఏఈలుయోగానంద , సుబ్రహ్మణ్యంవిద్యుత్‌శాఖసిబ్బంది, పలు వురు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తాం

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల సిపిఐ నాయకులు వారి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ ములకలచెరువు మండల కార్యదర్శి కే అంజనప్ప సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరమణ లో మాట్లాడుతూ పీలేరులో పేదల కార్మికులు కర్షకులు రైతాంగ సమస్యలపై అనునిత్యం పోరాటాల నిర్వహిస్తున్న టిఎల్ వెంకటేష్ పై పీలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉద్యమకారుల పట్ల అనిచితంగా ప్రవర్తిస్తున్నారని బెదిరింపులకు దిరుగుతున్నారని పట్టణంలో రౌడీ షీటర్ల పట్ల దొంగల పట్ల దోపిడీదారుల పట్ల నిరంకుశంగా ఉండాల్సిన పోలీస్ అధికారి ఉద్యమకారులపై అవాకులు చవాకులు పెట్టడం ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతి కాదని సిఐ ఒంటెద్దు పోకడలకు పోయి ప్రజా నాయకులుపైజులుంప్రదర్శించడం సరైనది కాదని వారు తెలిపారు. పోలీసు ఉన్నదాఅధికారులుఫ్రెండ్లీ పోలీస్ పేరుతో ప్రజలకు దగ్గర కావాల్సింది పోయిసామాన్యప్రజలపైప్రజానాయకులపైతనప్రతాపం జలంప్రదర్శిస్తున్నారనిఈయనప్రవర్తనపై ఈయన విధానా లపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌వ్యవసాయ కార్మిక సంఘం మండలకార్యదర్శినిజాం రైతు సంఘం మండల కార్యదర్శి మల్లికార్జున ఉత్తన్న రెడ్డప్పపాల్గొన్నారు.

# కార్ల్ లాండ్ స్టీనర్ జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం

- స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులు,మహిళలు - హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ హర్షం





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రక్తదానానికి యువకులు, మహిళలు ముందుకు రావడం చాలా హర్షించదగ్గ విషయమని హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ పేర్కొన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా వరుస రక్తదాన శిబిరాల్లో నేడు మదనపల్లి బెంగళూరు బస్టాండ్ నందు రక్తదాన శిబిరం ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కార్ల్ లాండ్ స్టీనర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ కార్ల్ లాండ్ స్టీనర్ జయంతి ని ప్రపంచ రక్తదాతల దినోత్సవంగా జరుపుకుంటారని,ప్రతి ఒక్కరు బ్లడ్ గ్రూప్స్ తెలుసుకోవాలని రక్తదానానికి ముందుకు రావాలని 12 ఏళ్ల కాలంలో వేలాది మందిని రక్తదాతలుగాతయారుచేసితమసంస్థరక్తదానంలోప్రముఖ పాత్ర పోషిస్తుందని ఇకపై కూడా మరిన్ని రక్తదాన శిబిరాలు రక్తదాన అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువకుల్లో స్ఫూర్తి నింపేలా తమ సంస్థ సేవలు కొనసాగితాయని పేర్కొన్నారు. ఏ.ఆర్.మొబైల్స్ అధినేత,మునిసిపల్ వైస్ ఛైర్మన్ నూర్ అజాం,మదనపల్లి వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ బాలచంద్రనాయుడు,సిబ్బందికృష్ణ,హెల్పింగ్‌మైండ్స్‌సభ్యులు బాచి, కమ్మల ఆనంద్,కిరణ్,గణేష్,అశ్విని,సాంబ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలలో పిల్లల నమోదు శాతం పెంచాలి

- అంగన్వాడీ కార్యకర్తలకు సిడిపిఓ వై.నాగవేణి సూచనలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం నందు శుక్రవారం మదనపల్లి అర్బన్ రూరల్ అంగన్వాడి కార్యకర్తలకు సమావేశం నిర్వ హించడం జరిగిందని సిడిపిఓ వై.నాగవేణి తెలిపారు. ఈ సమావేశం అంగన్వాడీ పిలుస్తుందనే కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లల నమోదు పెంచడం, నాణ్యతతో కూడిన ప్రీస్కూల్ విద్యను అందించడం,స్కూల్ రెడీనెస్ కార్యక్రమాలు, ఐదు సంవత్సరాలలోపు పిల్లల పోషణను గుర్తించడం వారి పోషణ స్థితిని మెరుగుపరచడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగిందన్నారు .అదేవిధంగా మదనపల్లి అర్బన్ రూరల్ అంగన్వాడి కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్స్ అలాగే ఉటెన్సిల్స్ అందజేయడం జరిగిందని వివరించారు.

# బడుగు బలహీన మైనారిటీ వర్గాల నాయకుడు సుగవాసి పాలకొండ్రాయుడు



**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** చిన్నమండం టౌన్లో రాయలసీమ రారాజు రాయచోటి పెద్దాయన సంస్మరణ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబుమా తండ్రి స్వర్గీయ సుగవాసి పాలకొండ్రాయుడు అంటే మీకు ఎనలేని అభిమానం... చిన్నమండెం ప్రజలన్న ఈ ప్రాంతం అన్న మా తండ్రికి, మాకు అంతే అభిమానం..రాజకీయాలకు అతీతంగా చిన్నమండెం మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మా కుటుంబాన్ని అభిమానిం చారు... ఆత్మీయంగా దగ్గరకు తీసుకున్నారు.చిన్న సమస్య వచ్చినా పెద్దాయన ఉన్నాడన్న ధైర్యంతో ఇంటి ముందరకు వచ్చిన ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకుని మీ సమస్యలను విని మీ కుటుంబ సభ్యులలో ఒకరిగా మారి వాటిని పరిష్కరించినప్పుడు అక్కడే ఉన్న నేను మీలో కలిగిన ఆనందాన్ని కళ్ళారా చూశాను. చిన్నమండెం మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న ప్రతి వ్యక్తిని పేరుపేరునా గుర్తుపెట్టుకుని పిలిచే అంత చనువు మా తండ్రికి మీతో ఉండేది... ఆయన వారసునిగా వచ్చిన నాకు అదే స్థాయిలో మీరు గుర్తింపు ఇవ్వడం నేను చేసుకున్న అదృష్టం...మాకు జన్మనిచ్చిన తండ్రిగా మేము పిలుచుకున్నా... మీకు మాత్రం పెద్దాయన(మా తండ్రి) మీ కుటుంబంలో ఒకడిగా, మీ గుండెల్లో చిరస్థాయిగా నిలవడం గర్విస్తున్నా.. గ్రామాలలోని అన్ని వర్గాల ప్రజలను చేరదీస్తూ... మీలో ఒకడిగా,, మీరిచ్చిన ధైర్యంతో రాజకీయాలలో ముందుకు సాగిన మా తండ్రి లాగానే మీ బిడ్డగా నేడు మీ ముందుకు వచ్చాను. నన్ను కూడా మీ బిడ్డ లాగానే చేరదీసి ముందుకు నడిపిస్తారని విన్నవించుకుంటున్నా.. ఎన్నికల సందర్భంలోనే కాకుండా మిగిలిన కాలాలలో కూడా గ్రామాలలోకి అడుగుపెట్టిన ప్రతి సందర్భంలోనూ మీరు చూపిన ఆదరాభిమానాలు ఎప్పటికీ మరువలేము.. నాన్న 47 ఏళ్ల రాజకీయ జీవితంలో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల కంటే చిన్నమండెం మండలానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు. చిన్నమండెం మండలంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి చేసిన కృషిని, ప్రజలకు అందించిన సహకారాలను నాకన్నా మీకే బాగా తెలుసు. నీటి నిల్వల కోసం చెరువులు, చెక్ డాంల నిర్మాణాలు.. గ్రామీణ రహదారుల ఏర్పాటు.. దేవాలయాలు, మసీదుల అభివృద్ధి.. రైతులకు అవసరమైన విత్తనాలు, పరికరాల పంపిణీ.. ఇల్లు లేని పేదలకు పక్కా గృహాలు మంజూరు చేయించడం...ప్రభుత్వంనుంచిమంజూరయ్యే సంక్షేమ పథకాలు...అనారోగ్యాలపాలైనవారినిచేరదీసి వారికి మెరుగైన వైద్యంఅందివ్వడంలోఅందించిన సహకారం... ముఖ్యంగా వెనుకబడిన వర్గాలు సన్నజనాలకు తోడుగా నిలిచిన రోజులు మీకు నేటికీ కళ్ళ ముందు కదలాడు తున్నాయి... ఇదే విషయాన్ని నేను పల్లెలకు వచ్చిన సమయంలో పెద్దాయనతో లబ్ధి పొందిన ప్రజలు... జరిగిన అభివృద్ధిని వివరిస్తూ చెబుతుంటే నాకే ఆశ్చర్యం వేసేది... మా తండ్రితో ఈ ప్రాంత ప్రజలకు ఉన్న అను బంధం ఇంత బలమైనదాఅని..చిన్నమండెంమండలకేంద్రంలో మైనారిటీలు, వైశ్యులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు,మరీ ముఖ్యంగా చిన్నమండెం మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఉన్న రెడ్లు,బలిజలు మా తండ్రిని అభి మానించారు.. చేరదీశారు.అదేఅభిమానం,ఆప్యాయత, అనురాగాన్ని నామీద కూడా చూపించాలని చేతులు చాసి అడుగుతున్న... మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి.. నేను మీ కుటుంబంలో ఒక్కడినే... మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటాను.. రాబోయే రోజులలో కూడా ఏ సమస్య వచ్చినా ఫోను ద్వారా నైనా నా తలుపు తట్టిన నేను మీకు తోడుగా నిలుస్తాను... తండ్రి ఆశయ సాధన కోసం నా రాజకీయ ప్రయాణంలో మీతో కలిసి సాగించాలని ఆశిస్తున్నాను... అవతాతలు,పెద్దల ఆశీర్వాదం.. అన్నదమ్ముల సహకారం... అక్క చెల్లెమ్మల తోడు నాకు ఉండాలని... మీ దీవెనలు అందించాలని మనసారా కోరుకుంటున్నాను



## గిరిరావు దివ్యజ్ఞాన ఉన్నత పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్య

– నిరుపేద,గ్రామీణ విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం – ప్రధానోపాధ్యాయిని కే.పద్మరాణి స్పష్టం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బెంగళూరు రోడ్డు నందు గల గిరిరావు దివ్యజ్ఞాన ఉన్నత పాఠశాల తెలుగు (థియోసాఫికల్) హైస్కూల్ నందు నిరుపేద గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యాబోధన అందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయిని, అధ్యాపకురాలు కే.పద్మరాణి పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం మాట్లాడుతూ ఆమె ఎంతో సుదీర్ఘ చరిత్ర కలిగి గిరిరావు పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమ య్యాయన్నారు.అపారమైన అనుభవం,అంకితభావం కలిగిన ఉపాధ్యాయ బృందం,గాలి,వెలుతురు సమృద్ధిగా కలిగిన తరగతి గదులు,చక్కని విలువలు, క్రమశిక్షణతో విద్యార్థుల సమగ్రాభివృద్ధి,పూర్తిగా ఉచిత విద్య,ఏవిధమైన ఫీజులు వసూలు లేదుకంప్యూటర్ శిక్షణ,లైబ్రరీ,సైన్స్ ల్యాబోరేటరీ,ఉచిత భోజన సౌకర్యం మా ప్రత్యేకత అన్నారు. అదేవిధంగా ప్రత్యేక స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు,సువిశాలమైన ఆట స్థలము,దూర ప్రాంతవిద్యార్థులకు ఉచిత రవాణా (ఆటో) సౌకర్యం (కనీసం 10 మంది పిల్లలువుంటే), ప్రతినెల విద్యార్థుల ప్రగతి కార్డుల ద్వారా తల్లిదండ్రులకు తెలియజేయడం.142 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన పాఠశాల విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు పట్టణంలోని ఉత్తమ ఉపాధ్యాయ బృందంచే ఉచిత విద్యా బోధన అందించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని గ్రామీణ,నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు పాఠశాల కరస్పాండెంట్ కె.ప్రసాద్ రావు 8919040228, 9440893699 మరియు ప్రధానోపాధ్యాయిని కె.పద్మారాణి 8374433113 అనే మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.



## చౌడేశ్వరిజ్యోతి ఉత్సవం విజయవంతం చేయండి

**సంబేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవపట్ల గ్రామం సీఎం కొత్తపల్లిలో నేడు చౌడేశ్వరి జ్యోతి ఉత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామస్తులు పిలుపునిచ్చారు శ్రీ చౌడేశ్వరి జ్యోతి ఉత్సవం సందర్భంగా తొగట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో శనివారం నాలుగు గంటల నుండి జ్యోతులను రాత్రి 9 గంటల వరకు తయారు చేయడం జరుగుతుందన్నారు అనంతరం 9 గంటల నుండి అమ్మవారిని పల్లకి ఊరేగింపు విద్యుత్ దీపాలంకరణలతో పుష్ప పల్లకిని సిద్ధం చేసి నెల్లూరు వారిచే కోలాటాలతో బళ్లారికి చెందిన డ్రమ్స్ వాయిద్యాలు డిజె సౌండ్ సిస్టంతో తోట వీర క్షత్రియులు మేల్కొల్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రతి ఒక్కరు అమ్మవారి జ్యోతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు అనంతరం 15 తేదీఆదివారం సాయంత్రం జ్యోతి ప్రసాదం వినియోగ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు జ్యోతి ఉత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్కరు అమ్మవారి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామస్తులు కోరారు.



## ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం అత్యంత విషాదకరం

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా దిగ్భ్రాంతి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి గురై 241 మందికిపైగా ప్రయాణికులతో పాటు 29 మంది మెడికల్ కళాశాల విద్యార్థులతో కలిపి 269 మంది మృతి చెందడం తనని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం ఆయన పత్రిక ప్రకటన ద్వారా విమాన ప్రమాదం మృతుల కుటుంబాలకు సంతాపంతెలియజేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేక్ ఆఫ్ అయినా కొన్ని నిమిషాలకే విమానం ప్రమాదానికి గురికావడం, అందులో ప్రయాణిస్తున్న 169 మంది భారతీయులు 53 మంది బ్రిటన్ వాసులతోపాటు 241 మందితోపాటు బీజే వైద్య కళాశాల వసతి గృహం నందు 29 మంది విద్యార్థులు మృత్యువాత పడడం బాధా కరమన్నారు. మదనపల్లి నియోజకవర్గ ప్రజల తరఫున మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఘటన స్థలానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ,విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు మృతుల కుటుంబాలను ఓదార్చడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమాన ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేయడం జరిగిందని ఎమ్మెల్యే వెల్లడించారు.


## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664